AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.02/2022/SP/TS** **Date: 27-01-2022**

# మా స్వామి – మా గృహములో

## (వారానికోసారి కుటుంబ సభ్యులతో కలిసి భజన)

జిల్లా అధ్యక్షులు మరియు కార్యనిర్వాహక అధ్యక్షులకు,

ఆత్మీయ సాయిరాం!

మన తల్లి, తండ్రి, గురువు, దైవము ఐన భగవాన్ శ్రీ సత్యసాయి ప్రభువు మనల్నీ, మన కుటుంబాలను నిరంతరం కంటికి రెప్పలా కాపాడుతూ ఉండడం సాయిభక్తుల నిత్యానుభవం.

సర్వజగద్రక్షకుడైన స్వామీ మన జీవితాలకు మార్గదర్శి, మన కుటుంబ రథసారథియై మనల్ని మన జీవితలక్ష్యం వైపు నడిపిస్తుండడం మనపై స్వామికి గల అపార ప్రేమకు నిదర్శనం. ఇది ఎన్నో జన్మల ప్రేమబంధం. ఈ బంధాన్ని మరింత అభివృద్ధి చేసుకొనే క్రమములో మన దైనందిన జీవితములో మన కాలమును, కర్మమును, కాయమును, కర్తవ్యమును నిత్యము స్వామితో సమ్మిళితము చేసుకొనిన స్వామి ప్రేమను, ఆనందమును, అనుగ్రహమును అమితముగా పొందగలము. తద్వారా గృహములో శాంతి సౌఖ్యములను నింపుకోగలము. అందులకై నవసూత్రములలో కుటుంబ సాధనలో భాగముగా శ్రీవారు అందించిన వారానికొకసారి కుటుంబ సభ్యులతో కూడి భజన అనే ఆదేశాన్ని తప్పకుండా పాటించుదాం.

“హరి భజన బినా సుఖ శాంతి నహీ” అని స్వామివారు తరచూ చెప్పినట్లు, వారానికి ఒకరోజు ఇంటిలో భజన చేసుకుందాం. ఒకవేళ భజన పాటలు పాడలేనివారు, సెల్ ఫోన్ లాంటి మాధ్యమముల ద్వారా భజనలు నిర్వహించుకోవచ్చు. అదీ వీలుకానిచో కుటుంబ సభ్యులం అందరం కలిసి కనీసం సాయి గాయత్రీ మంత్రాన్ని జపించి (కనీసం 9 సార్లు), వారానికి ఒకసారి స్వామికి హారతి సమర్పిద్దాం. **A family that prays together stays together** అన్నట్లు, కుటుంబ సభ్యులలో సంఘీభావానికి సామూహిక ప్రార్థనలు ఎంతో దోహదపడుతాయి కాబట్టి ఆ సత్ఫలితం కుటుంబం మొత్తానికి లభించడానికి ఈ మహత్తర ప్రక్రియ ఉపకరిస్తుంది.

ఈ సందేశం రాష్ట్రంలోని అన్ని సమితి / భజన మండలిలోని ప్రతి సభ్యునికి చేరేలా జిల్లా/కార్యనిర్వాహక అధ్యక్షులు మరియు జిల్లా ఆధ్యాత్మిక విభాగ సమన్వయకర్తలతో పాటు సమితి కన్వీనర్లు మరియు సమితి ఆధ్యాత్మిక విభాగ సమన్వయకర్తలు బాధ్యత వహించవలెను.

ప్రతివారం గృహములలో ఈ చక్కటి కార్యక్రమాన్ని (కుటుంబ సభ్యులతో కలసి భజన/హారతి) నిర్వహిస్తున్నవారు, నిర్వహించబోయే వారు తమ సన్నద్ధతను సాంకేతికంగా (symbolic) తెలియ పరచుటకు తమ గృహములలో స్వామిని అలంకరించిన ఫోటోను ఈ క్రింద ఇవ్వబడిన లింక్ లేదా QR కోడ్ స్కాన్ చేసి అప్ లోడ్ చేయగలరు. లేదా రాష్ట్ర ఆధ్యాత్మిక సమన్వయకర్తలు శ్రీ రేగళ్ల అనిల్ కుమార్ (94400 63645) మరియు శ్రీమతి P.N.S.S.లక్ష్మీకాంతం (70137 46616) నంబర్లకు వాట్స్ ఆప్ ద్వారా ఫిబ్రవరి 6 ఆదివారము, వసంతపంచమి నుండి ఫిబ్రవరి 13 ఆదివారము వరకు పంపగలరు.

https://forms.gle/nqNTF5M93kZztfmn6

ప్రేమతో,

సదా సాయి సేవలో,

పి.వెంకట్రావ్